# కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో

# ధరిత్రీ దినోత్సవం

పుడమిని పునరుద్ధిరించుకునేందుకు శక్తియుక్తులు వెచ్చిద్దాం

**22 ఏప్రిల్ 2022**



## ధరిత్రీ దినోత్సవం గురించి తెలుసుకుందాం...

మనకు అనేక పండుగలున్నాయి. పుట్టిన రోజు వంటి సందర్భాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటాం. సకలచరాచర జీవరాశికి ఆధారభూతమైన భూమి తల్లిని గౌరవిస్తూ ధరిత్రీ దినోత్సవం జరుపుకోవాలని, అనేక పర్యావరణ సమస్యలు తలెత్తుతున్న తరుణంలో భూమాత పరిరక్షణ ఒక మహా ఉద్యమంలా సాగాలని నడుం బిగించిన గెలార్డ్ నెల్సన్ (అమెరికన్ పార్లమెంట్ సభ్యుడు) 22 ఏప్రిల్ 1970లో ఈ కార్యక్రమాన్ని ఆరంభించాడు. గత 52 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఒక కొత్త అంశంపై ప్రజలను చైతన్య పరుస్తూ ఈ కార్యక్రమం నిరంతరాయంగా సాగుతున్నది. ఆధునిక పర్యావరణ ఉద్యమానికి ఈ కార్యక్రమం ఊతమిచ్చిందని చెప్పవచ్చు. మొదటి ధరిత్రీ దినోత్సవానికి అన్యూహ్యా స్పందన వచ్చింది. దాదాపు 2 కోట్ల మంది అమెరికన్లు పార్కులు, వీధులు, కళాశాలలకు చేరి ఆరోగ్యకరమైన మరియు సుస్థిరమైన పర్యావరణం కోసం నినదించారు. దేశ విధానకర్తల్ని, నాయకత్వాన్ని కదిలించేలా మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అనూహ్యా స్పందనతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రీ దినోత్సవం విభిన్న అంశాలపై దృష్టి పెడుతూ జరుకోబడుతుంది. మొదటి ధరిత్రీ దినోత్సవం రిపబ్లికన్లు, డెమోక్రాట్లనందరనీ రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి తీసుకువచ్చింది. అలాగే పేద, ధనిక, పట్టణ, గ్రామ, రైతులు, వ్యాపారులు, కార్మికులు, పారిశ్రామికవేతలందరినీ ఏకోన్ముఖం చేసింది. మొదటి ధరిత్రీ దినోత్సవం అమెరికా పర్యావరణ పరిరక్షణ విభాగం (EPA)) ఏర్పాటుకు దారితీసింది. అలాగే శుద్ధమైన నీరు, గాలి, అంతరిస్తున్న జీవజాతుల చట్టాలను ఏర్పరచటం జరిగింది. గత 12 సంవత్సరాలుగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకుంటూ.. పర్యావరణ చైతన్యానికి కృషి చేస్తున్నది. మరియు మీరు కూడా ఈ పర్యావరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున
పాల్గోవాలని పిలుపునిస్తుంది.



## పుడమిని పునరుద్ధిరించుకునేందుకు శక్తియుక్తులు వెచ్చిద్దాం

2022 ధరిత్రీ దినోత్సవం "పుడమిని పునరుద్ధిరించుకునేందుకు శక్తియుక్తులు వెచ్చిద్దాం" అనే అంశంపై జరుపుకోబడుతున్నది. నేడు భూమాత అనేక పర్యావరణ సంక్షోభాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. భూమిపై జీవవైవిధ్యం, సహజ ప్రాకృతిక వనరులు క్రమంగా తరిగిపోయి ఎడారికరణ, కాలుష్యం పెరిగిపోయి, వాతావరణ మార్పులు వివిధ రూపాలలో నిత్యం ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతిపై మానవ చర్యల యొక్క ప్రభావం రోజురోజుకి గణనీయంగా పెరిగిపోతున్నది. ఈ విపరిణామాలను దృష్టిలో పెట్టుకొని 2022 ధరిత్రీ దినోత్సవాన్ని "పుడమిని పునరుద్దిరించుకునేందుకు మానవజాతి యొక్క శక్తియుక్తులు, ఆర్థిక , రాజకీయ, సామాజిక వనరులు అన్నింటినీ కలిసికట్టుగా వేచ్చించవలయును" అనే పిలుపుతో జరుపుకోబడుతున్నది. ఈ ధరిత్రీ దినోత్సవం గుర్తు చేస్తున్న ముఖ్యమైన అంశాలు:

* ప్రకృతిని పునరుద్ధరించుకోవడానికి మరియు వచ్చే తరాలకు ఆరోగ్యకరమైన, నివాస యోగ్యమైన భూగ్రహాన్ని అందించేందుకు మనకు అతి తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉంది.
* మానవజాతి మొత్తం కార్యాచరణకు పూనుకోవాల్సిన సమయమిది. మనందరి ఆరోగ్యం, మన కుటుంబాల సంక్షేమం, మన జీవనోపాధులు, భవిష్యత్తు అన్నింటినీ కాపాడుకోవాలంటే ధరిత్రీ పరిరక్షణకు మన శక్తి సామర్థ్యాలు, విచక్షణ, వనరులు అన్నింటినీ వెచ్చించాల్సిన ఆవశ్యకత ఉన్నది.
* సుస్థిరమైన హరిత భవిష్యత్తే మనకు నిజమైన, సుభిక్షమైన భవిష్యత్తు.
* ఇందుకోసం సుస్థిర హరిత ఆర్థిక వ్యవస్థని నిర్మించుకోవాలి.
* మనందరం ఎంతో ఉత్తేజంతో, స్ఫూర్తిదాయకంగా, వినూత్నంగా, అందరినీ పరిగణలోకి తీసుకొని ఈ హరిత మార్గంలో ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఎంతగానో ఉంది.
* ప్రభుత్వాలు సుస్థిరాభివృద్ధి మార్గాన్ని అనుసరించాలి. వ్యాపార వర్గాలు కాలుష్యరహిత ఉత్పత్తులు, లావాదేవీలు జరపాలి.
* ప్రతి మనిషి ప్రకృతి హితంగా పర్యావరణ స్పృహతో జీవించాలి.

**"ఈ భూమిపై ప్రకృతిని ఏదో ఒక రూపంలో ప్రభావితం చేయకుండా ఒక్కరోజు కూడా మనకు గడవదు. మన ప్రతి చర్య ప్రకృతిలో ఏదో ఒక మార్పుకు దారితీస్తుంది. అందుకని మనం ఎలాంటి మార్పును కోరుకుంటున్నామో నిర్ణయించుకొని మెలగాలి." — జేన్ గూడాల్**



## కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ
## 12 ఏళ్ళ హరిత ప్రస్థానం

* కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సి.జి.ఆర్) 22 ఏప్రిల్ 2010 ధరిత్రీ దినోత్సవం రోజున ప్రారభించబడినది.
* ఈ సంస్థ పర్యావరణ చైతన్యానికి, ప్రకృతి పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి సాధన కొరకు కృషి చేస్తున్నది.
* గత 12 సంవత్సరాలలో 11 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విధ్యార్థుల భాగస్వామ్యంతో సుమారు 36 లక్షల మొక్కలు నాటించడం జరిగింది.
* 2011 సంవత్సరంలో "తూర్పు కనుమల పరిరక్షణ పర్యావరణ వేదిక (GrACE)"ను స్థాపించి, 2019 సంవత్సరంలో "తూర్పు కనుమల పర్యావరణ నివేదిక" ప్రచురించి భారత మాజీ రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.
* సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన కోసం కడ్తాల్ మండలం, అన్మాస్ పల్లి గ్రామంలో "Center for Earth Leadership and Sustainability (CELS) " పేరుతో పర్యావరణ నాయకత్వ శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పడం జరిగింది.
* 2013 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ వారిచే కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమాలను 5వ తరగతి సామాన్యశాస్త్రం పుస్తకంలో ఒక పాఠ్యాంశంగా చేర్చడం జరిగింది.
* 2016, 2017 సంవత్సరాలలో 2 పర్యాయాలు తెలంగాణ ప్రభుత్వంచే "హరితమిత్ర" అవార్డును అందుకోవడం జరిగింది.
* 2017 సంవత్సరంలో క్యాపిటల్ ఫౌండేషన్ ఢిల్లీ వారిచే జస్టిస్ కుల్దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది.

## ధరిత్రీ దినోత్సవ నిర్వహణకు కొన్ని సూచనలు

1. గ్రామంలో పర్యావరణ, ప్రాకృతిక స్థితిగతులపై సమాలోచన జరుపుకోవాలి, నివేదిక తయారు చేసుకోవాలి.
2. గ్రామంలోని వృక్ష సంపద, స్థానిక వృక్షజాతులు, పశుపక్ష్యాదులు, వన్యప్రాణులు, సాంప్రదాయ పంటలు, విత్తన సంపద, ఔషధ మూలికలు, సహజ ఆహారవనరులు, జీవావరణ వ్యవస్థలు, జీవవైవిధ్యం, నేలలు, గుట్టలు, కొండకోనలు, మైదానాలు, తీర ప్రాంతాలు, వాగులు, వంకలు, నదీనదాలు, చెరువులు కుంటలు, భూగర్భ జలాలు జలవనరులు, ప్రాకృతిక స్వరూపాలు, స్వచ్ఛమైన గాలి, ప్రకృతిమయమైన జీవన విధానం, సాంప్రదాయ విజ్ఞానం, భూమితల్లి అందించిన సకల ప్రాకృతిక పర్యావరణ వారసత్వ సంపదలను సముద్ధరించుకోవడానికి పూనుకోవాలి.
3. వనరుల మితిమీరిన వినియోగాన్ని, కాలుష్యాన్ని నివారించి గ్రామ పర్యావరణాన్ని స్వచ్ఛమైన, సహజ స్థితికి తీసుకురావడానికి సంకల్పించాలి.
4. ఇది వరకే గ్రామంలో ఈ దిశలో పనిచేస్తున్న వారిని గుర్తించి అభినందించాలి.
5. బాల, బాలికలకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు, నిర్వహించి, విజేతలకు బహుమతులతో ప్రోత్సహించాలి.
6. సామాజిక మాధ్యమాల ద్వారా వెబినార్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.
7. ధరిత్రీ దినోత్సవ ప్రతిజ్ఞ జరపాలి.
8. మీరు జరిపిన ధరిత్రీ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రజా, సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుని విస్తృతంగా స్ఫూర్తి కలిగేలా కృషి చేయాలి. ఈ వివరాలను సి.జి.ఆర్ కు కూడా తెలియజేయాలి.
9. పర్యావరణం, సుస్థిరాభివృద్ధిపై గ్రామ సభలు నిర్వహించాలి.
10. పర్యావరణ ర్యాలీ నిర్వహించాలి.
11. గ్రామ పర్యావరణంపై ప్రముఖ వక్తలచే సదస్సు నిర్వహించాలి.
12. పత్రికా సమావేశం ద్వారా ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలి.
13. స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు, అధికారులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయాలి.

## మార్పుకు శ్రీకారం చుట్టండి

* ధరిత్రీ పరిరక్షణకు ప్రజలందరినీ ముఖ్యంగా యువతీయువకులను, బాలబాలికలను చైతన్య పరచండి.
* మొక్కలు నాటండి మరియు స్థానిక వృక్ష జాతులను కాపాడండి.
* జీవావరణాన్ని పరిరక్షించండి.
* మీ ప్రాంతాలలో ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోండి.
* నేల, నీరు, విద్యుత్తు మరియు ఇతర వనరులను కాపాడండి.
* ప్రతి రోజు పర్యావరణ స్పృహతో మెలగండి.

## ధరిత్రీ దినోత్సవ ప్రతిజ్ఞ

**సకల జీవారాశులకు, మానవాళికి ఆవాసమైన భూమాత పట్ల గౌరవాన్ని, బాధ్యతను కలిగి ఉంటానని, ప్రకృతిని దైవంగా భావించి, గాలి, నీరు, నేల, జీవావరణ, పర్యావరణ వ్యవస్థల, పరిరక్షణకు కృషి చేస్తానని, కాలుష్య రహిత, పచ్చని సుస్థిర ప్రపంచం కోసం సర్వదా పాటుపడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.**




## సంప్రదించండి

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, #8-189/4. కొంగర రావిరాల, ఎగ్జిట్ నెం. 13, ఓ.ఆర్.ఆర్ , మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా.పిన్ కోడ్ — 501510.

ఈమెయిల్ : contact@cgrindia.org
వెబ్ సైట్ : www.cgrindia.org
ఫోన్: 9676957000

# 2022 ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకుంటున్న గ్రామాలు

| క్ర.సం | గ్రామము | మండలం | జిల్లా |
|---|---|---|---|
| 1 | అమనగల్ | మహబూబాబాద్ | మహబూబాబాద్ |
| 2 | అయోధ్య | మహబూబాబాద్ | మహబూబాబాద్ |
| 3 | పర్వతగిరి | మహబూబాబాద్ | మహబూబాబాద్ |
| 4 | మునిగలవీడు | నెల్లికుదురు | మహబూబాబాద్ |
| 5 | ఆలేరు | నెల్లికుదురు | మహబూబాబాద్ |
| 6 | నర్సింహులగూడెం | నెల్లికుదురు | మహబూబాబాద్ |
| 7 | రాజులకొత్తపల్లి | నెల్లికుదురు | మహబూబాబాద్ |
| 8 | పెనుగొండ | కేసముద్రం | మహబూబాబాద్ |
| 9 | హరిపిరాల | కేసముద్రం | మహబూబాబాద్ |
| 10 | కంఠాయపాలెం | తొర్రూర్ | మహబూబాబాద్ |
| 11 | మడిపల్లి | తొర్రూర్ | మహబూబాబాద్ |
| 12 | అమ్మపురం | తొర్రూర్ | మహబూబాబాద్ |
| 13 | చెర్లపాలెం | తొర్రూర్ | మహబూబాబాద్ |
| 14 | చిట్యాల | పెద్దవంగర | మహబూబాబాద్ |
| 15 | పిల్లలమర్రి | సూర్యాపేట | సూర్యాపేట |
| 16 | కాసరాబాద్ | సూర్యాపేట | సూర్యాపేట |
| 17 | జలాల్ పురం | తిరుమలగిరి | సూర్యాపేట |
| 18 | సిద్ధిసముద్రం | తిరుమలగిరి | సూర్యాపేట |
| 19 | వెంపటి | తుంగతుర్తి | సూర్యాపేట |
| 20 | ఆత్మకూర్. ఎస్ | ఆత్మకూర్. ఎస్ | సూర్యాపేట |
| 21 | మైలారం | రాయపర్తి | వరంగల్ రూరల్ |
| 22 | కొండూరు | రాయపర్తి | వరంగల్ రూరల్ |
| 23 | పోతిరెడ్డిపల్లి | రాయపర్తి | వరంగల్ రూరల్ |
| 24 | రాయపర్తి | రాయపర్తి | వరంగల్ రూరల్ |
| 25 | కాట్రపల్లి | రాయపర్తి | వరంగల్ రూరల్ |
| 26 | ఏనుగల్లు | పర్వతగిరి | వరంగల్ రూరల్ |
| 27 | ఇల్లంద | వర్ధన్నపేట | వరంగల్ రూరల్ |
| 28 | చెన్నూరు | పాలకుర్తి | జనగాం |
| 29 | తమ్మడపల్లి(జి) | జాఫర్ ఘడ్ | జనగాం |
| 30 | ముత్తారం | పాలకుర్తి | జనగాం |
| 31 | పూసలపాడు | నగలిగిద్ద | సంగారెడ్డి |
| 32 | వల్లూర్ | నగలిగిద్ద | సంగారెడ్డి |
| 33 | నగలిగిద్ద | నగలిగిద్ద | సంగారెడ్డి |
| 34 | ముక్తాపూర్ | నగలిగిద్ద | సంగారెడ్డి |
| 35 | దేవరకద్ర | దేవరకద్ర | మహబూబ్ నగర్ |
| 36 | తాడిపర్తి | గోపాల్ పేట్ | వనపర్తి |
| 37 | మాసాయిపేట్ | కడెం | నిర్మల్ |
| 38 | చౌడంపల్లి | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 39 | రాజారాంపల్లి | పెగడపల్లి | జగిత్యాల |
| 40 | ఇబ్రాజ్ పల్లి | గొల్లపల్లి | జగిత్యాల |
| 41 | అన్మాస్ పల్లి | కడ్తాల్ | రంగారెడ్డి |
| 42 | రావిచేడు | కడ్తాల్ | రంగారెడ్డి |
| 43 | మైసిగండి | కడ్తాల్ | రంగారెడ్డి |
| 44 | వాసుదేవపూర్ | కడ్తాల్ | రంగారెడ్డి |
| 45 | కడ్తాల్ | కడ్తాల్ | రంగారెడ్డి |
| 46 | ముచ్చెర్ల | కందుకూర్ | రంగారెడ్డి |
| 47 | సర్దారావులపల్లి | కందుకూర్ | రంగారెడ్డి |
| 48 | గూడూర్ | కందుకూర్ | రంగారెడ్డి |
| 49 | దాసర్లపల్లి | కందుకూర్ | రంగారెడ్డి |
| 50 | ఊట్లపల్లి | కందుకూర్ | రంగారెడ్డి |
| 51 | సాయిరెడ్డిగూడెం | కందుకూర్ | రంగారెడ్డి |
| 52 | దెబ్బడగూడ | కందుకూర్ | రంగారెడ్డి |
| 53 | నెదునూర్ | కందుకూర్ | రంగారెడ్డి |
| 54 | ఆకుతోటపల్లి | ఆమన్‌గల్ | రంగారెడ్డి |
| 55 | పోలేపల్లి | ఆమన్‌గల్ | రంగారెడ్డి |
| 56 | మంగల్ పల్లి | ఆమన్‌గల్ | రంగారెడ్డి |
| 57 | చుక్కాపూర్ | తలకొండపల్లి | రంగారెడ్డి |
| 58 | పెద్దగుండుతండా | తలకొండపల్లి | రంగారెడ్డి |
| 59 | ఖానాపూర్ | తలకొండపల్లి | రంగారెడ్డి |
| 60 | కలకొండ | మాడ్గుల | రంగారెడ్డి |
| 61 | ఇర్విన్ | మాడ్గుల | రంగారెడ్డి |
| 62 | గిరికొత్తపల్లి | మాడ్గుల | రంగారెడ్డి |
| 63 | బోల్గాట్ పల్లి | మాడ్గుల | రంగారెడ్డి |
| 64 | అర్కపల్లి | మాడ్గుల | రంగారెడ్డి |
| 65 | అందుగుల | మాడ్గుల | రంగారెడ్డి |
| 66 | మాడ్గుల | మాడ్గుల | రంగారెడ్డి |
| 67 | మంచాల | ఇబ్రహీంపట్నం | రంగారెడ్డి |
| 68 | లింగంపల్లి | ఇబ్రహీంపట్నం | రంగారెడ్డి |
| 69 | భైరాపూర్ | వెల్దండ | నాగర్‌కర్నూల్ |
| 70 | బుడ్డోనిపల్లి | వెల్దండ | నాగర్‌కర్నూల్ |
| 71 | మార్చాల | కల్వకుర్తి | నాగర్‌కర్నూల్ |
| 72 | తర్నికల్ | కల్వకుర్తి | నాగర్‌కర్నూల్ |
| 73 | సిలార్ పల్లి | కల్వకుర్తి | నాగర్‌కర్నూల్ |
| 74 | కార్వాంగ | తెల్కపల్లి | నాగర్‌కర్నూల్ |
| 75 | అంకిరోనిపల్లి | అచ్చంపేట | నాగర్‌కర్నూల్ |
| 76 | బుడ్డతండా | అచ్చంపేట | నాగర్‌కర్నూల్ |
| 77 | బ్రాహ్మణపల్లి | అచ్చంపేట | నాగర్‌కర్నూల్ |
| 78 | మైలకుంటతండా | అచ్చంపేట | నాగర్‌కర్నూల్ |
| 79 | చందాపూర్ | అచ్చంపేట | నాగర్‌కర్నూల్ |
| 80 | తిరుమలాపూర్ | ఉప్పునుంతల | నాగర్‌కర్నూల్ |
| 81 | సిర్సనగండ్ల | చారకొండ | నాగర్‌కర్నూల్ |
| 82 | రావులపల్లి | మర్పల్లి | వికారాబాద్ |
| 83 | దౌలతాబాద్ | దౌలతాబాద్ | వికారాబాద్ |
| 84 | చల్లాపూర్ | దౌలతాబాద్ | వికారాబాద్ |
| 85 | చంద్రాకల్ | దౌలతాబాద్ | వికారాబాద్ |
| 86 | నందిపహాడ్ | మద్దూర్ | నారాయణపేట |
| 87 | రేనివట్ల | మద్దూర్ | నారాయణపేట |
| 88 | కొత్తపల్లి | నర్వ | నారాయణపేట |
| 89 | తవకలాపూర్ | దిండి | నల్లగొండ |
| 90 | ఔవురావాణి | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 91 | అక్కేనపల్లి | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 92 | ఏపీ లింగోటం | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 93 | అమ్మనబోలు | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 94 | కొండపాక గూడెం | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 95 | నార్కట్ పల్లి | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 96 | ఏనుగులదోరి | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 97 | జువ్విగూడెం | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 98 | ఎల్లారెడ్డిగూడెం | నార్కట్ పల్లి | నల్లగొండ |
| 99 | మునిపంపుల | రామన్నపేట | యాదాద్రి భువనగిరి |
| 100 | దుబ్బాక | రామన్నపేట | యాదాద్రి భువనగిరి |
| 101 | పల్లివాడ | రామన్నపేట | యాదాద్రి భువనగిరి |
| 102 | శోభనాద్రిపురం | రామన్నపేట | యాదాద్రి భువనగిరి |

సమన్వయకర్తలు: రత్తం వెంకటేష్ - 98498 32109, మత్స్య వర్ధన్ రెడ్డి - 98663 04874

------ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ------